క్లుప్తంగా

అమ్మవారి సన్నిధిలో దసరా ఉత్సవాలు

సఖినేటిపల్లి: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయంలోని ఉపాలయంలో కొలువైన రాజ్యలక్ష్మి తాయారు అమ్మవారి సన్నిధిలో ఈనెల 22 నుంచి అక్టోబర్ ఒకటో తేదీ వరకూ శ్రీదేవీ శరన్నవరాత్రులు(దసరా) ఏర్పాటు చేసినట్టు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ఎంకేటీఎన్‌వీ ప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఉత్సవాల్లో ప్రతి రోజూ సాయంత్రం అమ్మవారికి విశేష కుంకుమార్చన, ప్రసాద నివేదన నిర్వహిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. అలాగే స్వామివారి ఆలయానికి అనుబంధంగా ఉన్న గుర్రాలక్క అమ్మవారి ఆలయంలో కూడా శరన్నవరాత్రులు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు వెంకటాచార్య

అయినవిల్లి: మండలంలోని మాగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పీవీవీ సత్యబాబు శుక్రవారం పదోతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు కె.వెంకటాచార్య చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. జీవశాస్త్ర ఉపాధ్యాయుడు సత్యబాబు పలువురు అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ కె.ఆదిలక్ష్మి, వైస్‌చైర్మన్ పి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పవిత్రోత్సవాల ముగింపు

అయినవిల్లి: మండలంలోని నల్లచెరువులోని వేంచేసిన పద్మావతి, గోదాదేవి సమేత వేంకటేశ్వరరావు స్వామివారి ఆలయంలో మూడు రోజులుగా జరుగుతున్న పవిత్రోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. ఆలయ ధర్మకర్త గణేశుల వెంకటేశ్వరరావు దంపతుల ఆధ్వర్యంలో ఈ పూజలు జరిపారు. స్వామికి టీడీపీ వేదపండితుల పర్యవేక్షణలో విష్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, త్రేతాగ్ని ప్రణయనం, ప్రధాన కుంభారాధన వంటి విశేష పూజలు జరిపారు. స్వామిని పవిత్రాలతో విశేషంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కోలాటం వంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

నిత్యాన్నదానానికి విరాళం

అయినవిల్లి: స్థానిక విఘ్నేశ్వరస్వామి ఆలయంలో అమలు చేస్తున్న నిత్యాన్నదాన పథకానికి అనపర్తికి చెందిన ఎల్‌వీవీఎస్ సత్యనారాయణ రాజు శుక్రవారం రూ.10,111 విరాళం అందజేశారు. ఈ సొమ్మును ఆలయ ప్రధానార్చకుడు మాచరి వినాయకరావుకు అందజేశారు. దాతను వేదమంత్రాలతో సత్కరించి స్వామి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

వైద్య ఖర్చులకు రూ.10 వేల అందజేత

అయినవిల్లి: మండలంలోని సిరిపల్లి గ్రామానికి చెందిన గుత్తుల గీత భువనేశ్వరి(11) బోన్ మ్యారో, కిడ్నీ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతుంది. ఆమె ప్రస్తుతం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతుంది. సుమారుగా చికిత్సకు 20 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. ఈ అమ్మాయి పరిస్థితిపై స్పందించిన కామన్ మెన్ సేవాదళ్ టీమ్ సభ్యులు రూ.10 వేల సాయం అందజేశారు. దాతలు ముందుకొచ్చి తమ పాప వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందించాలని ఆమె తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

అనారోగ్య బాధితులకు సాయం

మలికిపురం: లక్కవరం చాంబర్ ఆఫ్ కామర్స్‌లో అనారోగ్య కారణాల వల్ల బాధపడుతున్న పలువురికి ఆర్థిక సాయం అందించారు. తురాయి లక్ష్మణరావు, ఉలిశెట్టి శ్రీనివాసరావు అనే ఇరువురు అనారోగ్యంతో బాధపడుతున్నందున వైద్య ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున శుక్రవారం అందించారు. చాంబర్ అధ్యక్షుడు రుద్రరాజు గోపాలకృష్ణంరాజు చేతుల మీదుగా అంద జేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రోగికి ఆర్థికసాయం

సఖినేటిపల్లి: స్థానిక లాకుపేటకు చెందిన రోగి నల్లి కిషన్‌కింగ్‌కు రాజోలు నియోజకవర్గ ఫ్రెండ్స్ ఫర్ సర్వీస్ టీం సభ్యులు శుక్రవారం రూ.30 వేల ఆర్థిక సాయం చేశారు. ఈ మేరకు లివర్ సమస్యతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న కిషన్ కింగ్‌కు బాసటగా కుటుంబ సభ్యులకు పై సాయాన్ని ఇచ్చారు. ప్రముఖులు జంపన బుజ్జిరాజు, గొల్లమందల చిట్టిబాబు, పాటి శివకుమార్, కుసుమ రాకేష్ చేతులు మీదుగా కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు.

పాఠశాలకు సామగ్రి వితరణ

కొత్తపేట: ఆత్రేయపురం మండలం వద్దిపర్రు ఎంపీపీయూపీ పాఠశాలకు ఐడీబీఐ బ్యాంకు రూ.1.5 లక్షల విలువైన సామగ్రిని అందజేసింది. ఆర్‌ఓ ప్లాంట్, బీరువాలు, డ్రాయర్లు, కుర్చీలు తదితర సామగ్రిని బ్యాంకు ఆత్రేయపురం, రావులపాలెం బ్రాంచ్‌ల మేనేజర్లు వి.ప్రణంకుమార్, డి.షణ్ముఖ్, పాఠశాల హెచ్‌ఎం కె.పార్వతికి అందజేశారు.

ప్రైవేటీకరణ అంటే వ్యాపారమే..

- గొల్లపల్లి సూర్యారావు
- 'చలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ'కు తరలి వెళ్లిన పార్టీ శ్రేణులు



మామిడికుదురులో నిరసన తెలుపుతున్న మాజీ మంత్రి గొల్లపల్లి, పార్టీ శ్రేణులు



అమలాపురం 'చలో మెడికల్ కాలేజీ'కు తరలి వెళ్లిన వైఎస్సార్ సీపీ నాయకులు

మామిడికుదురు: ప్రైవేటీకరణ అంటే పేదలకు వైద్య విద్యను దూరం చేసి, వ్యాపారం చేయడమే చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా మారిందని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు విమర్శించారు. మామిడికుదురులో వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి కటకంశెట్టి ఆదిత్య స్వగృహం వద్ద శుక్రవారం మీడియాతో మాట్లాడారు. 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటుకు ధారాదత్తం చేయాలన్న నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని గొల్లపల్లి డిమాండ్ చేశారు. మామిడికుదురులోని మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నిరసన ర్యాలీని ప్రారంభించారు. అక్కడి నుంచి రాజోలు నియోజకవర్గ పార్టీ శ్రేణులతో కలసి గొల్లపల్లి భారీ మోటార్ సైకిళ్ల ర్యాలీగా బయలు దేరి అమలాపురం వెళ్లారు. నిరసన ర్యాలీలో జెడ్పీటీసీ మట్టా శైలజ, పార్టీ నేతలు తెన్నేటి కిశోర్, గుర్రం జాషువా, కట్టా శ్రీనివాస్, అడబాల బ్రహ్మాజీ, కుసుమ చంద్రశేఖర్, కూనపరెడ్డి రాంబాబు, గుబ్బల మనోహర్, తాడి సహదేవ్, కోటిపల్లి ఏస్తేరు రాణి తదితరులు పాల్గొన్నారు.

అయినవిల్లిలో..

అయినవిల్లి: గవర్నమెంట్ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా పి.గన్నవరం కో ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం 'చలో మెడికల్ కాలేజ్' కార్యక్రమానికి తరలివెళ్లారు. అమలాపురంలో జరిగిన ఈ కార్యక్రమానికి అయినవిల్లి నుంచి పెద్ద ఎత్తున వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు వెళ్లారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మేడిశెట్టి శ్రీనివాసరావు, పార్టీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంబాజీపేటలో..

అంబాజీపేట: ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేయడమంటే విద్యను వ్యాపారం చేయడమేనని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి అన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్సార్ సీపీ చేపట్టిన కార్యక్రమానికి అంబాజీపేట నుంచి పార్టీ మండల శాఖ అధ్యక్షుడు విత్తనాల ఇంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం నాయకులు, కార్యకర్తలు అమలాపురం భారీగా తరలి వెళ్లారు. కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు దొమ్మేటి సత్యమోహన్, ఎంఎం శెట్టి, కొర్లపాటి కోటబాబు, ముత్తాబత్తుల ప్రశాంత్, మట్టపర్తి హరి, కోట బేబీరాణి, మైలా ఆనందరావు, మట్టపర్తి బాలాజీ, చిట్టూరి రాధాబాయ్, పినిపే జయరాజ్ పాల్గొన్నారు.

రెండో రోజుకు చేరిన వీఆర్‌ఏల నిరసన



మలికిపురం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలో పాల్గొన్న వీఆర్‌ఏలు



మామిడికుదురులో నిరసన తెలుపుతున్న వీఆర్‌ఏలు

పి.గన్నవరం: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని వీఆర్‌ఏలు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న నిరసన శుక్రవారం రెండో రోజుకు చేరుకుంది. తమకు పే స్కేలు వర్తింప చేయాలని, అర్హత కలిగిన వారిని వీఆర్వోలుగా నియమించాలని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను తమకు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. సంఘ అమలాపురం డివిజన్ అధ్యక్షుడు గోగన్నమఠం ఆంజనేయులు, మండల శాఖ అధ్యక్షుడు ఆకుమర్తి శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మలికిపురంలో..

మలికిపురం: రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. పలు సమస్యల పరిష్కారం కోసం శాంతియుత ధర్నా చేపట్టినట్లు వీఆర్ఏలు తెలిపారు. వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని, కేవలం రూ.10 వేల జీతంతో జీవనం కొనసాగించడం కష్టతరం అవుతుందన్నారు. మలికిపురం మండలం కమిటీ ప్రెసిడెంట్ కందికట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మామిడికుదురులో..

మామిడికుదురు: రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమస్యలు పరిష్కారం కోరుతూ వీఆర్‌ఏలు రెండో రోజు మామిడికుదురు మండల రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన కొనసాగించారు. వీఆర్‌ఏల సంఘం మండల శాఖ అధ్యక్షుడు ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరులో..

ఆలమూరు: దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని కోరుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వీఆర్‌ఏలు చేస్తున్న ధర్నా రెండో రోజుకు చేరుకుంది. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా మండల శాఖ అధ్యక్షుడు తాతపూడి ఇస్సాక్, కార్యదర్శి కంతేటి శివ రామారావు ఆధ్వర్యంలో వీఆర్‌ఏలు ఈ ధర్నా చేపట్టారు. వీఆర్‌ఏలు జె.లక్ష్మీప్రసన్న, భువనగిరి యేసు, వై.జీవరత్నం, వై.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



అంబాజీపేటలో వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ వెంకటేశ్వరరావు

అంబాజీపేట: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ పాల్గొనడం వల్ల మానసికోల్లాసం కలుగుతుందని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు అరిగెల సూరిబాబు అన్నారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్‌లో జరుగుతున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యక్రమం ఎంఈఓలు కాండ్రేగుల వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఎస్‌జీఎఫ్ మండల కో ఆర్డినేటర్ కుంపట్ల ఆదిలక్ష్మి పర్యవేక్షణలో మండలంలోని 9 జెడ్పీ హైస్కూల్, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు పీడీలు, పీఈటీలు అండర్-14, 17 విభాగాల్లో బాలురకు వాలీబాల్, కబడ్డీ, కోకో, బాడ్మింటన్, యోగా పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కడలి సాయిరామ్, సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

అయినవిల్లిలో..

అయినవిల్లి: విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు అవసరమని క్రీడలతో విద్యార్థుల్లో మానసికోల్లాసం అలవడుతోందని ఎంఈవో పి.శ్రీనివాస్ అన్నారు. ముక్తేశ్వరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన మండల స్థాయి క్రీడా పోటీలను శుక్రవారం ప్రారంభించారు. మండల స్థాయిలో బాలురకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ మొదలైన తొమ్మిది క్రీడాంశాలతో పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

దస్తావేజు లేఖర్ల ఆందోళన



మలికిపురంలో ఆందోళన చేస్తున్న దస్తావేజు లేఖర్లు

మలికిపురం: స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖర్లు శుక్రవారం నిరసన దీక్ష నిర్వహించారు. ప్రభుత్వం తీసుకున్న ఓటీపీ విధానానికి నిరసనతో పాటు పలు డిమాండ్ల అమలు కోరుతూ ఈ మేరకు దీక్షలో పాల్గొన్నారు. ప్రభుత్వాన్ని ముందే కోరుతూ పెన్‌డౌన్ చేపడుతున్నట్లు లేఖర్లు తెలిపారు. దస్తావేజు లేఖర్ల సంఘ నాయకులు కంచుస్తంభం వాసు, కోళ్ల రాంబాబు, మంచిగంటి కృష్ణ, కడలి మురళీకృష్ణ, గంటా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెంలో..

రావులపాలెం: దస్తావేజు రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ప్రైమ్-2 విధానంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం దస్తవేజు లేఖర్లు పెన్‌డౌన్‌తో నిరసన తెలిపారు. రెండు రోజుల పాటు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు నిరసన చేపడుతున్నట్టు తెలిపారు. ఈ మేరకు సబ్ రిజిస్ట్రార్‌కు వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పులగుర్త రామారావు, కొవ్వూరి రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజోలులో..

రాజోలు: సాంకేతిక తప్పిదాలతో రిజిస్ట్రేషన్ల సమయంలో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని రాజోలు దస్తావేజు లేఖర్లు ఆందోళన చేపట్టారు. శుక్రవారం రాజోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ శాఖలో ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ప్రైమ్ 2.0 రిజిస్ట్రేషన్ విధానంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఈ విధానంలో ఓటీపీ నమోదు చేయాల్సిన అవసరం ఉండడంతో రిజిస్ట్రేషన్‌కు వచ్చే కక్షిదారులు ఓటీపీలు చెప్పలేకపోతున్నారన్నారు. ప్రైమ్ 2.0 విధానంలో మార్పులు తీసుకుని రావాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు రెండు రోజుల పాటు పెన్‌డౌన్ నిరసన కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. సంఘ నాయకులు పాల్గొన్నారు.

వచ్చే నెల నుంచి స్త్రీనిధి రుణాల ఇంటింటి తనిఖీ



మలికిపురం వెలుగు కార్యాలయంలో స్త్రీనిధి రుణాల తనిఖీ చేస్తున్న ఏజీఎం హేమలత

మలికిపురం: డీఆర్‌డీఏ వెలుగు విభాగం ద్వారా గ్రామాల్లో మహిళలు తీసుకున్న స్త్రీనిధి రుణాలను వచ్చే నెల నుంచి ఇంటింటి తనిఖీ చేస్తామని స్త్రీ నిధి బ్యాంకు జిల్లా అసిస్టెంట్ మేనేజర్ హేమలత పేర్కొన్నారు. మలికిపురం మండలంలో పలు గ్రామాల్లో స్త్రీ నిధి రుణాల తనిఖీ చేయాలని వచ్చిన విజ్ఞప్తులపై గురు, శుక్రవారాల్లో మలికిపురం వెలుగు కార్యాలయంలో ఆమె తనిఖీ చేశారు. మండల స్థాయి మేనేజర్లతో వెలుగు సిబ్బంది నమోదు చేసిన రికార్డులను తనిఖీ చేశారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. తొలి దశ ప్రాథమిక తనిఖీల్లో కొన్ని గ్రామాల్లో స్త్రీ నిధి రుణాల రికవరీ సక్రమంగా లేదని గుర్తించినట్లు తెలిపారు. మండల వెలుగు ఏపీఎం సయీద్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు దివ్వి దుర్గా భవాని, కోశాధికారి కమిడి దివ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

రావులపాలెం: విద్యుత్ లైన్ల మరమ్మతులు, ట్రీ క్లియరెన్స్ పనుల నిమిత్తం శనివారం మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని అమలాపురం ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.రాంబాబు శుక్రవారం తెలిపారు. మండలంలోని కొమరాజులంక, దేవరపల్లి, పొడగట్లపల్లి, లక్ష్మీ పోలవరం గ్రామాలకు, రావులపాలెంలోని కొత్త కాలనీ, రావులపాడు రోడ్, వేదిరేశ్వరం రోడ్డు, వెంకటేశ్వర థియేటర్ ఏరియా, అక్షర థియేటర్ ఏరియా, విందు రెస్టారెంట్ ఏరియా, అరటికాయ మార్కెట్ యార్డ్ ఏరియాలకు ఉదయం 08 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పి.గన్నవరంలో..

పి.గన్నవరం: స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మండలంలోని పలు గ్రామాలకు శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు ఈఈ కె.రాంబాబు తెలిపారు. కారణంగా పి.గన్నవరం, ఎల్.గన్నవరం, నాగుల్లంక, మానేపల్లి, వాడ్రేవుపల్లి, ముంగండ, ఆర్.ఏనుగుపల్లి, కె.ఏనుగుపల్లి, వై.కొత్తపల్లి, ముంజవరం, ముంజవరపుకొట్టు, కథారులంక గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండన్నారు. అలాగే నరేంద్రపురం సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా నరేంద్రపురం, పప్పులవారిపాలెం, కుందాలపల్లి, జి.పెదపూడి, ఊడిమూడి, యర్రంశెట్టివారిపాలెం, రాజులపాలెం గ్రామాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు ఆయన వివరించారు.

బీసీ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడిగా చంద్రశేఖర్



అధ్యక్షుడిగా ఎన్నికైన చంద్రశేఖర్‌తో పాటు నాయకులు

అంబాజీపేట: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా జాతీయ బీసీ చైతన్య వేదిక అధ్యక్షుడిగా మాజీ సర్పంచ్ మట్టపర్తి చంద్రశేఖర్ నియమితులైనట్లు జాతీయ అధ్యక్షులు వీరవెల్లి శ్రీనివాస్ తెలిపారు. బీసీ చైతన్య వేదిక రాష్ట్ర కార్యవర్గం ఉపాధ్యక్షుడు మట్టపర్తి సూర్య చంద్రరావు, రాష్ట్ర బీసీ చైతన్య వేదిక ఆర్గనైజింగ్ కార్యదర్శి రాయుడు లక్ష్మణరావు, రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు మట్టపర్తి మురళీకృష్ణ పాల్గొన్నారు.

అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

అంబాజీపేట: గ్రామాల్లో ఉన్న నిరక్షరాసులను వారికి అర్థమయ్యే రీతిలో బోధించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. అంబాజీపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అక్షరాంధ్ర ప్రోగ్రామ్ (ఉల్లాస్)లో భాగంగా ఎంపీడీఓ బి.మమత అధ్యక్షతన వలంటీర్ టీచర్లకు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. అడల్ట్ ఎడ్యుకేషన్ జిల్లా అధికారి జి.విజయభాస్కర్ మాట్లాడుతూ చదువురాని మగవారికి చదువుపై ఆసక్తి పెంచేలా కృషి చేసి అక్షరాలను నేర్పించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీఓ అడపా శ్రీవెంకటకృష్ణ, ముత్తాబత్తుల ప్రశాంత్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

అంబాజీపేట: పౌష్టికాహారం తీసుకోవడం వల్ల మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వీఎస్‌వీ మహాలక్ష్మి అన్నారు. తొండవరంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. సూపర్‌వైజర్ మహాలక్ష్మి మాట్లాడుతూ స్థూలకాయ నివారణకు చక్కెర, నూనె వినియోగించడం తగ్గించడం వల్ల చాలా వరకు ఆరోగ్య సమస్యలు ఉండవన్నారు. అంగన్‌వాడీ కేంద్రం వద్ద ఫ్రీ స్కూల్ కిట్‌లు, ఫుడ్ స్టార్స్ స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఎస్.మణికుమారి, యు.లక్ష్మీదుర్గ పాల్గొన్నారు.

ఆడబిడ్డల ఆరోగ్యాన్ని సంరక్షిద్దాం



కొత్తపేటలో ఆరోగ్య అవగాహన ర్యాలీ

ఆలమూరు: ఆడబిడ్డల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం అందరూ బాధ్యతగా భావించాలని కొత్తపేట ఏడీఎంహెచ్‌ఓ ఎం.సుమలత అన్నారు. మండలంలోని సంధిపూడి జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో సర్పంచ్ తోట భవాని, ఎంపీటీసీ తోలేటి సంతోషి ఆధ్వర్యంలో శుక్రవారం స్వస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం జరిగింది. చిన్నారులకు ఆరోగ్య సిబ్బంది టీకాలు వేశారు. గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. అంగన్వాడీలు తమ సొంత ఖర్చులతో తయారు చేసిన పౌష్టికాహార వంటకాలను గర్భిణులకు పంపిణీ చేశారు. వైద్యాధికారులు కె.భాగ్యశ్రీ, బి.అనంతరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

కొత్తపేట: స్వస్థ నారీ-సశక్త పరివార్ అభియాన్‌లో భాగంగా డిగ్రీ కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్-యూత్ రెడ్‌క్రాస్, అవిడి పీహెచ్‌సీ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక బ్యాంక్ కాలనీ సచివాలయం వద్ద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేపీ రాజు అధ్యక్షతన ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. అనంతరం పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్.శ్రీవిద్య, ఆరోగ్య సిబ్బంది మహిళలకు ఉచితంగా బీపీ, సుగర్, హిమోగ్లోబిన్, రొమ్ము క్యాన్సర్, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ కన్వీనర్ శ్రీఘాకోళ్లపు రాధాకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ టి.రమాదేవి, పీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు



మామిడికుదురులో నిర్వహించిన సామూహిక సీమంతాలు

మామిడికుదురు: గ్రామంలో శుక్రవారం ఆరోగ్యవంతమైన మహిళ-శక్తిమంతమైన కుటుంబ కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేశారు. మహిళల్లో వచ్చే పలు వ్యాధులపై నగరం పీహెచ్‌సీ వైద్యాధికారి జాన్ లెవీ అవగాహన కల్పించారు. మహిళల్లో వచ్చే క్యాన్సర్ వ్యాధిని ముందే గుర్తించడం వల్ల దాన్ని నివారించే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమాల్లో సొసైటీ అధ్యక్షులు ఈలి శ్రీనివాస్, సభ్యుడు మట్టా సత్తిబాబు, పీహెచ్‌సీ ఉద్యోగులు, స్థానికులు పాల్గొన్నారు.

నిబంధనలు విధిగా పాటించాలి

కొత్తపేట: దీపావళి బాణసంచా హోల్‌సేల్, రిటైల్ విక్రయదారులు, తయారీదారులు ఫైర్ నిబంధనలు విధిగా పాటించాలని రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్ విద్యాసాగర్ సూచించారు. వచ్చే దీపావళి పురస్కరించుకుని కొత్తపేటలో శివకాశి, తదితర ప్రాంతాల్లో తయారైన బాణసంచా హోల్‌సేల్ షాపులను శుక్రవారం సీఐ, స్థానిక ఎస్సై జి.సురేంద్రతో కలసి స్థానికంగా రెండు షాపులు, పలివెల వంతెన సమీపాన షాపును తనిఖీ చేశారు. పరిమితికి మించి స్టాకు నిల్వలు పెట్టడానికి వీల్లేదన్నారు. నిబంధనలు పెడచెవిన పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఘనంగా కేఎస్ఎన్ రాజు పుట్టినరోజు



మలికిపురంలో కేఎస్ఎన్ రాజును సత్కరిస్తున్న గొల్లపల్లి

మలికిపురం: రాజోలు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కేఎస్ఎన్ రాజు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం మలికిపురంలో ఆయన ఇంటి వద్ద శ్రేణులు ఘనంగా ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గొల్లపల్లి సూర్యారావు పాల్గొన్నారు. అభిమానులు ఏర్పాటు చేసిన రాజు పుట్టినరోజు కేక్‌ను గొల్లపల్లి కట్ చేశారు. అనంతరం కేఎస్ఎన్ రాజును, గొల్లపల్లి శాలువాతో సత్కరించారు. పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రుద్రరాజు చిన రాజా, మండపేట నియోజవర్గ పరిశీలకుడు కటకంశెట్టి ఆదిత్యకుమార్, రాష్ట్ర కార్యదర్శి పాటి శివకుమార్, నాయకులు గెడ్డం తులసీ భాస్కరరావు, ముప్పర్తి త్రిమూర్తులు, గుబ్బల మనోహర్, కంచర్ల శేఖర్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు అండగా ఉంటాం



బాధితులకు సాయం అందిస్తున్న కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు

అయినవిల్లి: అగ్నిప్రమాద బాధితులకు వైఎస్సార్ సీపీ నుంచి అండగా ఉంటామని ఆ పార్టీ పి.గన్నవరం నియోజక వర్గ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఆయన నేదునూరు గౌతమి నగర్‌లో ఇటీవల అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులు ఇసుకపట్ల వెంకటరమణ కుటుంబాన్ని పరామర్శించి, నిత్యావసరాలు అందజేశారు. కార్యక్రమంలో నేదునూరు మాజీ ఎంపీటీసీ సభ్యుడు కనుమూరి సత్యనారాయణరాజు, మాజీ సర్పంచ్ కామన కృష్ణమూర్తి, గ్రామ శాఖ అధ్యక్షుడు బొంతు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా బాడీ బిల్డర్స్ సంఘ అధ్యక్షుడిగా 'సూరంపూడి'



నూతన కార్యవర్గాన్ని వెల్లడిస్తున్న అధ్యక్షుడు రామకృష్ణ

రాజోలు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా బాడీ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సూరంపూడి రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం పొదలాడ రియల్ జిమ్ వద్ద నూతన కార్యవర్గానికి ఎన్నిక నిర్వహించారు. సంఘ ఉపాధ్యక్షుడిగా వల్లూరి విజయ్‌కుమార్, కార్యదర్శిగా కట్టా శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శిగా సూరంపూడి త్రిమూర్తులు, కోశాధికారిగా యాళ్ల జీవన్ ప్రభాకర్, కార్యవర్గ సభ్యులుగా కాండ్రేగుల రామకృష్ణ, వాసంశెట్టి వెంకటకుమార్‌లు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని నాయకులు తెన్నేటి కిషోర్, బాబిలు అభినందించారు. ఈ నెల 21వ తేదీన రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు భీమవరంలో జరుగుతాయని పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు సెల్: 9553278595, 9490081922 నంబర్లను సంప్రదించాలన్నారు.

ప్రజల్లో చైతన్యం నింపిన భీమన్న రచనలు



మామిడికుదురులో మహాకవి భీమన్నకు నివాళి

మామిడికుదురు: మహాకవి బోయి భీమన్న రచనలు ప్రజల్లో చైతన్యం నింపాయని గెయిల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కిల్స్ మేనేజర్ ఎ.సురేష్ పేర్కొన్నారు. భీమన్న జయంతి సందర్భంగా శుక్రవారం మామిడికుదురు బోయి భీమన్న మానవ వనరుల కేంద్రం ప్రాంగణంలో ఉన్న భీమన్న విగ్రహానికి పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మారుమూల ప్రాంతమైన మామిడికుదురులో పుట్టిన భీమన్న తన రచనల ద్వారా ఈ ప్రాంతానికి జాతీయ స్థాయిలో ఎంతో గుర్తింపు తీసుకువచ్చారని పేర్కొన్నారు. భీమన్న రాసిన పాలేరు నాటకం ద్వారా ఎంతో మంది స్ఫూర్తి పొంది ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో గంటి చంద్రశేఖర్, పెద్దిరాజు పాల్గొన్నారు.

డ్రోన్ ద్వారా అగ్నిఅస్త్రం పిచికారీ

మామిడికుదురు: వరిపంటపై ఆశించిన కాండం తొలుచు పురుగు నివారణకు కషాయాలతో తయారు చేసిన అగ్ని అస్త్రం ద్రావణాన్ని మామిడికుదురులో శుక్రవారం డ్రోన్ ద్వారా పిచికారీ చేశారు. నైనాల శ్రీరంగనాథం, గోగి లెనిన్‌రావు కంఫర్ట్ బ్లాక్‌లోని పదెకరాల్లో 30 లీటర్ల ద్రావణాన్ని పిచికారీ చేశారు. ఈ అగ్ని అస్త్రం కషాయం వల్ల తెగుళ్లు సమర్థవంతంగా నివారణ అవుతాయని మండల వ్యవసాయాధికారి ఎన్‌వీవీ సత్యనారాయణ తెలిపారు. ఖర్చు కూడా తక్కువ అవుతుందని చెప్పారు. కార్యక్రమంలో పి.గన్నవరం డివిజన్ ఎంటీ జె.నాగవేణి, వీఏఏలు, యూనిట్ ఇన్‌చార్జ్ కుదుపూడి జానకి, ఐసీఆర్పీలు చెల్లుబోయిన రాధ పాల్గొన్నారు.